కలెక్టరేట్‌లో 187 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 187 అర్జీలను స్వీకరించామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. ఇన్‌ఛార్జి జెసి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు , ఇతర అధికారులు అర్జీలు స్వీకరించామరు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 71 రెవెరన్యూ, 40 పోలీసు, 26 పౌర సరఫరాలు, 25 పంచాయితీ రాజ్, 35 ఇతర శాఖలకు సంబంధించి అర్జీలు అందాయన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం సాధ్యం అవుతుందని ప్రజల్లో నమ్మకం పెంచేలా అధికారుల పనితీరు ఉండాలన్నారు. ఈ సందర్భంగా డివిజన్, పలు మండలాల నుంచి వచ్చిన అర్జీల సమస్యలపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లా అధికారులు, అనుబంధ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలకు గ్రహణం

- **రూ.40 కోట్ల వరకూ సెస్ బకాయిలు**
- **ఉద్యోగుల వేతనాలకు తప్పని ఇక్కట్లు**

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో గ్రంథాలయాలకు గ్రహణం పట్టింది. పాలకుల నిర్లక్ష్యమే ఈ దుస్థితికి కారణమని గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 102 గ్రంథాలయాలు ఉన్నాయి. పుస్తక పఠనం విద్య, వైజ్ఞానిక అంశాలతో పాటు వినోదాన్ని పంచుతాయి. ఒకప్పుడు విజ్ఞాన భాండాగారాలుగా విరాజిల్లి యువతకు గ్రంథాలయాలు ఎంతో దోహద పడ్డాయి. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులలో అత్యధిక మంది ఇప్పటికీ గ్రంథాలయాలను వినియోగించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల డిఎస్‌సి ప్రకటించిన విషయం విధితమే. అదే విధంగా కేంద్ర సంస్థలు, సివిల్స్‌కు సిద్ధమయ్యే వారి సంఖ్యా ఏటా పెరుగుతోంది. ఈ క్రమంలో నిరుద్యోగ యువత గ్రంథాలయాలను ఆశ్రయిస్తుంది. ప్రస్తుత పరిస్థితులను దాటి చదువుకునేందుకు అనుకూలంగా మార్పుచేయాలన్నా అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలు కొనుగోలు వేయాలన్నా గ్రంథాలయ సంస్థకు నిధులు కావాలి. ప్రభుత్వం నుంచి జిల్లా గ్రంథాలయ సంస్థకు సుమారు రూ.40 కోట్ల వరకు సెస్సు బకాయి రావాల్సిఉంది. దీనిలో రాజమహేంద్రవరం నగర పాలక సంస్థనుంచి రూ. 20 కోట్లు కాగా కాకినాడ నగరపాలక సంస్థ నుంచి రూ.7. కోట్లు, పంచాయతీల నుంచి రూ. 8 కోట్లు, ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న పురపాలికల నుంచి రూ.5 కోట్ల వరకు రావాల్సి ఉంది. అదే విధంగా గ్రంథాలయాల సిబ్బందికి వేతనాలు, పింఛన్లకు రూ.11.50 కోట్లు చెల్లించాల్సిఉంది. పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు ప్రతి ఏటా వసూలు చేసే పన్నులలో గ్రంథాలయాలకు పన్నులు వసూలు చేస్తాయన్న విషయం విధితమే. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆ సెస్సును సకాలంలో గ్రంథాలయాలకు కేటాయించి అభివృద్ధికి దోహద పడాలి. అయితే గడిచిన ఐదేళ్లలో ఆ దిశగా చర్యలు చేపట్టలేదు.

గ్రంథాలయాలను డిజిటల్ హబ్‌లుగా తీర్చుదిద్దు తామంటూ చేసిన ప్రకటనలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయి. మరోవైపు ఉద్యోగుల వేతనాలకు ఇబ్బందులు తప్పలేదు. గ్రంథాలయ వారోత్సవాలకు ఉద్యోగులు సొంత ఖర్చు చేసిన ఉదాహరణలున్నాయి. గ్రంథాలయ ఉద్యోగులకు సెస్సు నుంచి జీతాలు చెల్లించే అవకాశం ఉంది. ప్రభుత్వం గ్రాంటు రూపంలో సంస్థకు చెల్లించాలి. గత ప్రభుత్వం ఉద్యోగుల జీతాలకు సరిపడా గ్రాంటు విడుదల చేయలేదు. కేవలం 20 శాతం గ్రాంటు మాత్రమే విడుదల చేస్తూవచ్చింది. ఏళ్లుగా పేరుకుపో యిన గ్రాంటు చెల్లిస్తే ఆ నిధులతో గ్రంథాలయా లను అభివద్ధి చేసే అవకాశం కలుగుతుంది. అదే విధంగా పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులోకి తెచ్చేందుకు నిధులే కీలకం. ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వం గ్రంథాలయాల నిర్వహణపై ప్రత్యేక దష్టి సారించాలద్సి ఉంది. నిధులు కేటాయించి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని నిరుద్యోగ యువత విజ్ఞప్తి చేస్తున్నారు.

మహిళా పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న హోం మంత్రి వనిత

గంజాయి కేసులపై ప్రత్యేక దృష్టి

హోం మంత్రి వంగలపూడి అనిత

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్రంలో గంజాయి నిర్మూలనలో భాగంగా గంజాయి కేసులపై దృష్టి సారించామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సోమవారం నగరంలోని ఇన్నీస్‌పేట సబ్ జైలు ఆవరణలో ఎపి ప్రిజన్స్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును, బాక్స్ క్రికెట్ స్టేడియంను, ప్రిజన్స్‌కేఫ్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం సెంట్రల్ జైలు, మహిళా జైలును సందర్శించారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఖైదీలకు మంచి ప్రవర్తన కల్గించడంలో భాగంగానే ప్రిజన్స్ కేఫ్, పెట్రోలు బంకులను ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో 16సబ్ జైళ్లు, రెండు సెంట్రల్ జైళ్లు, ఒక స్పెషల్ జైలు ఉన్నాయన్నారు. ఒక బోస్టన్ జైలు కడుతున్నట్లు తెలిపారు. జైళ్లలో మొత్తం 3,483 మంది ఖైదీలు ఉన్నారని తెలిపారు. ఉండాల్సిన సంఖ్య కంటే అధికంగా 700 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. రాజమండ్రిలో 1,200 మంది సామర్థ్యమైతే అదనంగా 50మంది ఉన్నారన్నారు. గంజాయి కేసుల్లో రాష్ట్రవ్యాప్తంగా 1,700 మందిని అరెస్టు చేయగా, అందులో ఒక్క విశాఖలోనే వెయ్యిమంది వరకు ఉన్నారని తెలిపారు. రాజమండ్రి జైలులో 376 మంది ఉన్నారని చెప్పారు.

గంజాయి కేసుల్లో అరెస్టయిన వారికోసం సైకిట్రిస్టులను ఏర్పాటుచేసి, అవగాహన కల్పించడంతో పాటు డీ ఎడిక్షన్ సెంటర్స్ కూడా పెట్టాలని భావిస్తున్నట్లు ఆమె చెప్పారు. స్నేహ బ్లాక్ చూసిన తర్వాత భావోద్వేగానికి గురయ్యానని తెలిపారు. ఈ రాష్ట్రాన్ని సుదీర్ఘ కాలం పాలించిన ముఖ్యమంత్రి చంద్రబాబును 53 రోజులపాటు జైలులో ఉంచడం దారుణమన్నారు. స్నేహ బ్లాక్ ని చూడగానే తట్టుకోలేకపోయానని చెప్పారు. ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి వాసుని కూడా గతంలో అరెస్టు చేసి పెట్టిన బేరక్‌ను కూడా చూశానని తెలిపారు. ఇక జైలు సిబ్బంది చెప్పిన విషయాలు, సమస్యలు తెలుసుకున్నామని, ముఖ్యంగా సివిల్ పోలీసుల మాదిరిగా ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారన్నారు. ఇప్పటివరకు వారికి ఆరోగ్య భద్రత లేకపోవడం శోచనీయమన్నారు. ఈ విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

ఖైదీలకు క్షమాభిక్షపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పెరోల్ నిబంధనలను కూడా సమీక్షిస్తామన్నారు. దిశ చట్టమే లేకుండా దిశా పోలీసు స్టేషన్లు పెట్టడంలో అర్థం లేదన్నారు. గతంలో మాదిరిగా మహిళా పోలీస్ స్టేషన్లుగానే వ్యవహరించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను మళ్లీ తీసుకొస్తున్నట్లు ఆమె చెప్పారు. పోలీసుల్లో శారీరక దఢత్వాన్ని పెంచే దిశగా నెట్ ప్రాక్టీస్ క్రికెట్‌ను మంత్రి అనిత ప్రారంభించారు. బ్యాటింగ్ ఆడి అలరించారు. ఆమె వెంట ఎంఎల్‌ఎలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి వాసు, జైళ్ల ఐజి విశ్వజిత్, డిఐజి ఆఫ్ ప్రిజన్స్ ఎంఆర్.రవికిరణ్, సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్, మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ అధికారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్న నకిలీ అధికారిపై చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అదంఇంచారు. ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు కార్డు లేని ఒక వ్యక్తి కొన్ని రోజులుగా కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చానని చెప్తూ అంగన్‌వాడీ సిబ్బందిని భయభ్రాంతులకు గురి చెస్తున్నాడని తెలపారు. అంగన్‌వాడీ సిబ్బందితో సెల్ఫీలు తీసుకుంటూ ఇది తనిఖీల్లో ఒక భాగం అంటూ చెబుతున్నాడని తెలిపారు. ఫోటో దిగక పోతే ఉద్యోగం పోతుందంటూ బెదిరిస్తున్నారన్నారు. ఇలా ఫోటోలు తీసి వాటిని దుర్వినియోగం చేస్తే మహిళలుగా తమకు భద్రత కరువవతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో అరికిరేవుల గ్రామం కొవ్వురు ప్రాజెక్టులో 16, 17, 75, ఛాగల్లు గ్రామంలో 67,

68, 69, 70, 78, 79, తాళ్లపూడిలో 124 నెంబరు అంగన్‌వాడీ కేంద్రాల్లో నకిలీ అధికారి తనిఖీలు నిర్వహించాడని తెలిపారు. దీనిపై కలెక్టర్, పీడీ స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ ప్రశాంతి స్పందిస్తూ నిందితునిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని పీడీని ఆదేశించారు.

'మత్తు'కు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ అన్నారు. సోమవారం స్థానిక కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దుర్వసనాలకు లోనవ్వడం వల్ల జీవితాలు చీకటిమయం అవుతాయన్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా ఉండడానికి విద్యార్థులతో ఆయేన ప్రతిజ్ఞ చేయించారు. సిడిపిఒ డి.మమ్మీ మాట్లాడుతూ యువతను మాదక ద్ర వ్యాల బారిన పడకుండా కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. సిఐ పి.విశ్వం మాట్లాడుతూ మత్తుకు బానిసైతే మానసికంగా భౌతికంగా క్షీణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గారపాటి సతీష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, బి.ఉద యభాను, ఆర్.విజయలక్ష్మి, కెవి.పద్మిని, జి.ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ఎంఇఒకు వినతి పత్రం అందజేత

ప్రజాశక్తి - పెరవలి

జిఒ 117, జిఒ 128లు కాకుండా జిఒ 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని ఫ్యాప్టో నాయకులు సోమవారం ఎంఇఒకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.వెంకటరమణ, మండల అధ్యక్షుడు వి.సూర్యభాస్కరరెడ్డి, ఎస్‌టియు అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు, ఎస్‌టియు ప్రధాన కార్యదర్శి ఎన్.దుర్గారావు, యుటిఎఫ్ కోశాధికారి కె.మహేశ్వరరావు, డివివి.ప్రసాద్, బి.రవికుమార్ పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - సీతానగరం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు పరిపాలనా శిక్షణ తరగతులను సోమవారం నిర్వహించారు. మూడు రోజుల శిక్షణ తరగతుల్లో భాగంగా మొదటి రోజు పంచాయతీ రాజ్ చట్టం, సర్పంచ్‌ల విధులు, బాధ్యతలు, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై ఇఒపిఆర్‌డి శిక్షణ ఇచ్చారు. రెండో రోజు శిక్షణలో సీతానగరంలో ఘన వ్యర్థ పదార్థాల గురించి ఎస్.డబ్ల్యూ.సి షెడ్లు వద్ద అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు.

గోకవరం : గోకవరం ఐకెపి కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఎం.గోవిందు, ఇఒపిఆర్‌డి ఎం.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో 14 గ్రామ పంచాయతీల సర్పంచులు గ్రేడ్-1-5 పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. పంచాయతీ విధులు, బాధ్యతలు, పారిశుధ్యం, ఘన వ్యర్థల నిర్వహణ, చెత్త సేకరణ గ్రామ పంచాయతీల పాత్ర ఇతంపాలన అంశాలపై అవగాహన కల్పించామని ఎంపిడిఒ గోవింద్ తెలిపారు.

కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు

- **నిందితుడు వెంకటేష్ అరెస్ట్**
- **బాలికలు సురక్షితం**

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఇద్దరు బాలికల కిడ్నాప్ కేసును పోలీసులు ఛేదించారు. నిందితుని అరెస్టు చేసి బాలికలను తల్లికి అప్పగించారు. ఈ వివరాలను ఎస్‌పి డి.నరసింహకిశోర్ మీడియాకు సోమవారం వెల్లడించారు. ఒడిశాకు చెందిన మహిళ తన భర్తతో విబేధాల కారణంగా విడిపోయి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారునితో కలిసి ధవళేశ్వరంలో ఉంటోంది. ఇద్దరు కుమార్తెలను కాకినాడలోని హాస్టల్‌లో ఉంచి చదివిస్తోంది. కుమారుడు తన వద్దే ఉంటున్నాడు. ఈ ఏడాది మేలో వేసవి సెలవుల నేపథ్యంలో కుమార్తెలు కూడా తల్లితోనే ఉంటునానరు. వారి ఇంటిపై మారోజు వెంకటేష్ అనే వ్యక్తి అద్దెకు దిగాడు. తనను రైల్వేలో టిసిగా పనిచేస్తున్నాను అని చెప్పి ఆధారాలు చూపాడు. అతనితో పాటు ఒక యువతి కూడా ఉంది. ఆమెను చెల్లిగా స్థానికులకు పరిచయం చేశాడు. ఇరుగు పొరుగు వారితో సఖ్యంగా ఉంటూ, అనుమానం రాకుండా వ్యవహరించాడు. పిల్లల తల్లిని అక్క అంటూ దగ్గరయ్యాడు. పిల్లలను రెస్టారెంట్లు, అరకు, తిరుపతి వంటి ప్రాంతాలకు తిప్పాడు. ఇదే సమయంలో పిలల తల్లికి రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి నమ్మబలికాడు. ఈ ఏడాది జులై 10న ఆమెను, ఆమె చిన్న కుమార్తెను విజయవాడ తీసుకెళ్లి లాడ్జిలో పెట్టాడు. వారిని అక్కడే ఉంచి తిరిగి ధవళేశ్వరం వచ్చి ఆమె కుమారుడిని తీసుకుని విజయవాడలో తల్లి దగ్గరకు చేర్చాడు. అదే నెల 21న ఆమె చిన్న కుమార్తెను తీసుకుని

వివరాలను వెల్లడిస్తున్న ఎస్‌పి నరసింహకిశోర్

ధవళేశ్వరం వచ్చాడు. ఆమె కుమార్తెలను హాస్టల్‌లో దించుతాను చెప్పి పిల్లలతో మాట్లాడించాడు. ఆ తర్వాత తను ఒక్కడే విజయవాడ వెళ్లి ఆమెను కలిసి వచ్చాడు. అదే నెల 28న తనతో ఉన్న యువతిని రాజమండ్రిలో బస్సు ఎక్కించి విశాఖకు పంపించేశాడు. అనంతరం సెల్‌ను స్విచ్ఛాఫ్ చేశాడు. తల్లికి అనుమానం వచ్చి 29న ఆమె ధవళేశ్వరం వచ్చింది. హాస్టల్ వారితో మాట్లాడగా పిల్లలు లేరని తెలుసుకుంది. 30న ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

విషయం తెలుసుకున్న ఎస్‌పి వెంటనే నాగులు బృందాలను నియమించి గాలింపు చేపట్టారు. 22వ తేదీ తర్వాత రాజమహేంద్రవరంలో ఒక హోటల్లో ఒకరోజు, ఆ తర్వాత నెల్లూరులో ఒక హోటల్లో ఒకరోజు బాలికలతో కలిసి వెంకటేష్ ఉన్నట్టుగా గుర్తించారు. గుంటూరు ప్రాంతంలో అతని ఫోను స్విచ్ ఆఫ్ చేసినట్టు గుర్తించి గాలింపు ముమ్మరం చేశారు. రాజమహేంద్రవరం సౌత్ జోన్ డిఎస్‌పి ఎం.అంబికాప్రసాద్ పర్యవేక్షణలో ధవళేశ్వరం సిఐ జివివి.వినయ్‌మోహన్, ఎస్‌ఐ హరికృష్ణ బృందం ఈ కేసును దర్యాప్తు చేసింది. నూతన ఎస్‌ఐ టి.గణేష్ కూడా ఈ దర్యాప్తులో పాల్గొన్నారు.

నిందితుడు మారోజు వెంకటేష్, బాలికల ఫొటోలను మీడియా, సోషల్ మీడియా గ్రూపుల్లో సర్క్యులేట్ చేశారు. అనంతరం పక్కా సమాచారంతో ప్రత్యేక పోలీసుబృందం చెన్నయ్ సమీపంలో కోరుకుపెట్టాయి ప్రాంతానికి పంపారు. ఆర్‌పిఎఫ్ పోలీసుల సహకారంతో నిందితుడు వెంకటేష్, ఇద్దరు బాలికలను కోరుకుపెట్టాయి వద్ద ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. సోమవారం వారిని ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ తీసుకొచ్చారు. కేసున చేధించిన పోలీసులను ఎస్‌పి అభినందించారు. నిందితుని న్యాయమూర్తి ఎదుట హాజరుపరుస్తామని ఎస్‌పి తెలిపారు. బాలికలను వైద్య పరీక్షల నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి సంరక్షణ కోసం జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్‌కి సమాచారం ఇచ్చామన్నారు. తదుపరి దర్యాప్తును రాజమహేంద్రవరం మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి కె.వెంకటేశ్వరరావుకు ఎండార్స్ చేశామన్నారు. చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందికి నగదు రివార్డులను అందించారు.

పితానికి పసలపూడి భద్రయ్య పరామర్శ

ప్రజాశక్తి - పెరవలి

మాజీ మంత్రి, ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ సోదరుడు పితాని సూర్యనారాయణ ఇటీవల మృతి చెందాడు. దీంతో పితాని కుటుంబ సభ్యులను టిడిపి సీనియర్ నాయకులు, ఉమ్మడి జిల్లాల కుమ్మరి శాలివాహన సంఘ అధ్యక్షులు పసలపూడి భద్రయ్య(బుజ్జి), భోగవల్లి చిన్నవెంకటసత్యనారాయణ(చంటిబాబు) సోమవారం పరామర్శించారు. సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు

సూర్యనారాయణకు నివాళులర్పిస్తున్న నాయకులు

దేవరపల్లిలో హర్ ఘర్‌కా తిరంగా

ప్రజాశక్తి -దేవరపల్లి

హర్ ఘర్ కా తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. మహాత్మ గాంధీ, అంబెద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మండల కార్యాలయం నుంచి దేవరపల్లి సెంటరు వరకు ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షులు కెవికె.దుర్గారావు, ఎంపిడిఒ ప్రభాకరరావు, సర్పంచులు, సూపరింటెండెంట్ శాంతి, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చాగల్లు తహశీల్దార్‌గా మెరికమ్మ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు తహశీల్దార్‌గా ఎం.మెరికమ్మను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఆమె మండంలోనే పనిచేశారు. ఎన్నికల సమయంలో కొవ్వూరు కెఆర్‌ఆర్‌సి తహశీల్దార్‌గా వెళ్లారు. తిరిగి బదిలీపై మండలానికి వచ్చారు.

తాళ్లపూడి తహశీల్దార్‌గా రవీంద్రనాథ్

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి మండల తహశీల్దార్‌గా బి.రవీంద్రనాథ్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో కోనసీమ జిల్లా కె.గంగవరం మండల తహశీల్దార్‌గా పనిచేశారు. బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇన్‌ఛార్జి తహశీల్దార్ భారతి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ ఉద్యోగులు స్వాగతం పలికారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎంపికపై హర్షం

సీతానగరం : ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు మండలానికి చెందిన రఘుదేవపురం జడ్‌పి స్కూల్ హెచ్‌ఎం ఎం.శ్యామల, విద్యార్థిని హిమవర్ధిని ఎంపిక కావడం పట్ల ఎంపిపి గుర్రాల జ్యోత్స్న హర్షం వ్యక్తం చేశారు. దేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న జవాన్లకు ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఎంపిపి జ్యోత్స్న తెలిపారు.

ఘనంగా గ్రంథాలయ దినోత్సవం

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయంలో సోమవారం పద్మశ్రీ డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ జయంతి సందర్భంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ హాజరయ్యారు. విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు హాజరై ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడారు. గ్రంథాలయ నిర్వహణకు సంబంధించి గొప్ప పరిశోధన శాస్త్రవేత్తగా రంగనాథన్ నిలిచారనానర్ఉ. అందరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పుస్తకాలు లేకపోతే మనిషి ఎగుదల నామమాత్రంగా ఉంటుందని, నిత్యం పుస్తకాలతో ఉండే వ్యక్తి భవిష్యత్తు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ఉంటుందని తెలిపారు. కేంద్ర గ్రంథాలయాన్ని విద్యార్థులందరూ పూర్తి స్థాయిలో ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు ఆచార్య బి.జగన్మోహనరెడ్డి,

నన్నయ యూనివర్శిటీలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.నూకరత్నం, ఎస్.లింగారెడ్డి, డాక్టర్ టి.సింహాచలం, డాక్టర్ టి.వాసు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు పాల్గొన్నారు.

పెరవలి : మండలంలో పెరవలి, ముక్కామల, తీపర్రు శాఖ గ్రంథాలయాల్లో పద్మశ్రీ ఎస్ఆర్.రంగనాథన్ 132 వ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపాటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్లు సిహెచ్‌వి.వెంకట జయలక్ష్మి, కె.వెంకటేశ్వరరావు, ఎం. వెంకటేశ్వర్లు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

త్వరలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీ

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

రాష్ట్రంలో త్వరలో కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తామని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం కొవ్వూరు వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడారు. కొవ్వూరు తనకు పుట్టినిల్లు లాంటిదన్నారు. కొవ్వూరు స్టేషన్‌ను ఆదర్శ పోలీస్ స్టేషన్‌గా మారుస్తామని హామీ ఇచ్చారు. అలాగే మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాలు రవాణా నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రాజమండ్రి ఏరియాలో బ్లేడ్ బ్యాచ్ ఆగడాలపై నిఘా ఉంచామని చెప్పారు. ఆమె వెంట ముప్పిడి వెంకటేశ్వరరావు, టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు కె.రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, మాజీ ఎంఎల్‌ఎ టివి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎపిఎన్‌జిఒ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్‌జిఒ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు మంగళవారం ధవళేశ్వరంలోని ఇరిగేషన్ ఎన్‌జిఒస్ హాల్‌లో ఉదయం 9.30 నుంచి 3.30 గంటల వరకూ ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పటల్, శ్రీ సాయి రామ్ డెంటల్ హాస్పటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్, డాక్టర్ మోహన్ డయాబెటిక్ సెంటర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పల్స్ కార్డియాక్ హాస్పటల్ వారిచే ఇసిజి, అవసరం అయినవారికి 2డి ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎపి ఎన్‌జిఒస్ అసోసియేషన్ అధ్యక్షులు బొబ్బిలి. శ్రీనివాసరావు, కార్యదర్శి ఎస్.జైకుమార్ తెలిపారు.

మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

మాదర ద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. సోమవారం రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాలలో ఏర్పాటుచేసిన మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండానల్నారు. మత్తు పదార్థాల బారిన పడి జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాదర ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కెఎల్.శివజ్యోతి, ఐసిడిఎస్ పీడీ కె.విజయలక్ష్మి, ఎపిఎస్‌పి సిఆర్ మెంబర్ టి.ఆదిలక్ష్మి, విజిలెన్స్ అదనపు ఎస్‌పి సోమశేఖర్, డిసిపిఒ రాజ్ కుమార్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా ఎంపిపి శ్రీవల్లి పుట్టినరోజు

గోకవరం : గోకవరం ఎస్‌విఆర్ ఫంక్షన్ హాల్లో ఎంపిపి సుంకర శ్రీవల్లి పుట్టిన రోజు వేడుకలు ఆమె భర్త సుంకర వీరబాబు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, మాజీ ఎంపీ, వైసిపి జగ్గంపేట నియోజకవర్గం ఇన్‌ఛార్జి తోట నరసింహం హాజరయ్యారు. భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిపి సంకర శ్రీవల్లి రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఎంపిపి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న తోట

సత్తిరాజుకు టిడిపి నాయకులు పరామర్శ

పెరవలి : ఇటీవల పితృ వియోగానికి గురైన ఉసులుమర్రుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి సత్తిరాజును టిడిపి నాయకులు సోమవారం పరామర్శించారు. ఆయన తండ్రి ఉప్పలపాటి సుబ్బారావు వయసు(103) ఇటీవల వయోభారంతో మృతి చెందారు. టిడిపి రాజమండ్రి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రామాంజనేయులు, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు, టిడిపి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంగం రామారావు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు బర్రె దొరస్వామి, వేండ్ర వెంకీ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్న శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రూ.3,100 నగదును స్వాధీనం చేసు కున్నట్లు ఎస్ఐ శివనాగ బాబు తెలిపారు. అలాగే మండలం లోని తాళ్లూరు గ్రామంలో జాతీయ రహదారిపై నిబం ధనలకు విరుద్ధంగా మద్యం కలిగి ఉన్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అతని నుం చి 15 మద్యం బాటిల్స్‌ను సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు, జరిమానా

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిలో ఒక వ్యక్తికి జైలు శిక్ష, ముగ్గురికి జరిమానా పడినట్లు ఎస్ఐ శోభన్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం సేవించి ద్విచక్ర వాహనంపై పట్టుబడిన వ్యక్తులకు కాకినాడ స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజి స్ట్రేట్ ముందు ప్రవేశపెట్టగా, ముద్దాయిలకు శిక్ష విధించి నిందితుల్లో ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష, ముగ్గురుకు రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి గ్రామ శివారున జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యారు. సోమవారం హైవే సిబ్బంది జాతీయ రహదారిపై మరమ్మతు పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే జగ్గంపేట వైపు వెళ్తున్న వ్యాన్ డ్రైవర్ ఆకస్మికంగా బ్రేక్ వేశాడు. దీంతో ఆ వెనకాల వస్తున్న కారును మరో కారు ఢీకొట్టింది. ఆ కారును ఆ వెనకాల వస్తున్న ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న గండేపల్లి గ్రామానికి చెందిన బయలుపూడి సత్యనారాయణ తీవ్ర గాయాలపాల య్యాడు. అతడిని ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

సారా విక్రయిస్తున్న మహిళ అరెస్టు

ప్రజాశక్తి - కడియం

కడియం సిఐ బి.తులసీధర్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ సిహెచ్‌వి.రమణ సిబ్బందితో కలిసి జేగురుపాడులో దాడులు నిర్వహించారు. సారా విక్రయిస్తున్న జనిపల్లి పద్మావతిదేవిని సోమవారం అరెస్టు చేశామని సిఐ తెలిపారు. ఆమె వద్ద నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రిమాండ్‌కు తరలించామన్నారు.

49 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - గోకవరం

మద్యం బెల్టుషాపులపై దాడి చేసి 49 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. గోకవరం శివారున అక్రమంగా మద్యం అమ్ముతున్న సానపల్లి సీతారామరాజుని ఎస్ఐ పవన్‌కుమార్, సిబ్బంది దాడులు చేసి అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 48 క్వార్టర్ బాటిళ్లు, ఒక రాయల్ స్టాగ్ ఫుల్ బాటిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

క్రీడలతో మానసిక వికాసం

ప్రజాశక్తి - పెద్దాపురం

క్రీడల ద్వారా శారీరక శారీరక దారుఢ్యంతోపాటు మానసిక వికాసం కలుగుతుందని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం స్థానిక నవోదయ విద్యాలయంలో 3 రోజులపాటు జరిగే రీజనల్ కబడ్డీ మీట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు,పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దటమే కాకుండా వారిని ఉన్నత స్థితికి చేర్చడంలో నవోదయ విద్యాలయాల పాత్ర ప్రముఖమైందన్నారు. రాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు.ఏ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ రామకృష్ణయ్య మాట్లాడుతూ నవోదయ రీజియన్ పరిధిలోని వివిధ రాష్ట్రాల్లోని నవోదయ విద్యాలయాల నుంచి సుమారు 550 మంది క్రీడాకారులు ఈ కబడ్డీ మీట్‌లో పాల్గొంటున్నారని తెలపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ డి.పరశురామయ్య, పిఇటి ఆర్.సత్యనారాయణ, వి.జగన్మోహన్‌రావు, కె.సుధీర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అలసత్వంపై కలెక్టర్ ఆగ్రహం

ప్రజాశక్తి - కాకినాడ

పింఛన్ల పంపిణీలో అలసత్వంపై కలెక్టర్ కలెక్టర్ షాన్ మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో పంచాయ తీరాజ్, జడ్‌పి, గ్రామీణ అభివృద్ధి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఆగస్టు నెల తొలి రోజు 95 శాతం మేర పంపిణీ పూర్తయిందన్నారు. పింఛన్ల పంపిణీ అలసత్వం వహించిన సిబ్బంది తీరుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి రోజే పింఛన్ల పంపిణీ నూరు శాతం పూర్తి చేయాలని అలసత్వం వహించిన 20 మంది సచివాలయం సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తిసుకోవాలన్నారు. సరైన వివరణ ఇవ్వని సిబ్బందిని సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రంగనాథన్ జయంతి

ప్రజాశక్తి - కాకినాడ, గండేపల్లి

కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథా లయంలో సోమవారం డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథా లయ పాఠకులు రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర ఉప గ్రంథాలయ అధికారి ఇన్‌ఛార్జ్ కె.కిషోర్ మాట్లాడుతూ రంగనాథన్ జయంతిని జాతీయ గ్రంథపాలకుల దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుంద న్నారు. రంగనాథన్ భారతదేశ గ్రంథాలయ శాస్త్ర పితామహుడిగా గుర్తిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది ఎస్.రాజు, టి.వీర్రాజు, ఎవిఎస్.నాగేంద్ర కుమార్, వి.అరుణ, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు. **గండేపల్లి** సూరంపాలెం ఆదిత్య విద్య ప్రాంగణంలోని ఇంజినీరింగ్ ఫార్మసి, పాలిటెక్నిక్, బిజినెస్ స్కూల్ విభాగాల్లో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశ గ్రంథాలయ పితామహుడు, పద్మశ్రీ డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎ.రమేష్, డాక్టర్ కె.రవిశంకర్, డాక్టర్ డి.సతీష్ కుమార్, డాక్టర్ సంజయ్‌కుమార్, ఎస్‌టివిఎస్. కుమార్, డీన్స్, వివిధ శాఖల విభాగాధిపతులు, ఫాకల్టీ మెంబెర్స్, విద్యార్థులు, గ్రంథాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఆదిత్య యూనివర్శిటీలో జరిగిన గ్రంథ పాలకుల దినోత్సవంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్ పాల్గొని రంగనాథన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ విభాగం అధికారి కె.అశోక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రంథాలయ విభాగం సిబ్బంది పాల్గొన్నారు..

మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడిపై విచారణ

ప్రజాశక్తి - కాకినాడ

వైసిపి ప్రభుత్వ పాలనలో నగర పాలక సంస్థ సొమ్ములను దోచుకున్న మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ వనమాడి కొండబాబు కోరారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బావనను ఆయన కలిసి 2019 నుంచి 2024 వరకూ మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి నగర పాలక సంస్థ నిధులను ఏవిధంగా లూటీ చేశారో వివరిస్తూ ఆధారాలతో సహ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో నగర అభివృద్ధికి నాటి ఎంఎల్ఎ ద్వారంపూడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకు రాలేదన్నారు. నగర ప్రజలు వివిధ రూపాల్లో కట్టిన సొమ్ములను అభివృద్ధి పేరుతో ద్వారం పూడి దోచుకున్నారని విమర్శంచారు. గత ప్రభుత్వంలో చేసిన ప్రగతి పనులకు తిరిగి బిల్లులు చేయించుకుని కోట్ల రూపాయిలు తన స్వంత ఖాజానాకు తరలించుకుపోయాడని ఆరోపించారు. జరిగిన అవినీతిపై విచారణ చేసి ప్రజల సొమ్మును తిరిగి రాబట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, గుమ్మల్ల చిన్నా పాల్గొన్నారు.

విపత్తుల్లో జాగ్రత్తలపై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లరేవు

విపత్తుల సమయంలో ఏవిధంగా స్పందించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. సోమవారం స్థానిక హైస్కూల్లో విజయవాడ 10వ బెటాలియన్ ఎన్‌డిఆర్‌ఆఫ్ ఇన్‌స్పెక్టర్ మన్మోహన్‌సింగ్ యాదవ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతి విపత్తులు, భూకంపాలు, వరదల సమయంలో తీసుకోవాల్సిన అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం ఆశాలత, ఉపాధ్యాయులు కిషోర్, అప్పారావు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, ఎస్ఎంసి ఛైర్మన్ శ్రీమన్నారాయణ, ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా ర్యాలీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి మువ్వన్నెల జెండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పాలంకి నాగరాజు, హెచ్ఎం శ్రీదేవి, సింగం బుల్లయ్య, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - శంఖవరం

పాఠశాలల అభివృద్ధికి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు కృషి చేయాలని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ సూచించారు. సోమవారం మండలంలోని వివిధ పాఠశాలకు నూతనంగా ఎంపికైన ఎస్ఎంసి ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, సభ్యులు ఎంఎల్ఎ సత్యప్రభను టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీ ప్రతినిధులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు విద్యా కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఆయా పాఠశాలల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.

ఖాళీ స్థలాల్లో నీటి నిల్వలు లేకుండా చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని జనావాసాల మధ్య ఖాళీ స్థలాల్లో వర్షం, మురుగునీరు నిలిచిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఖాళీ స్థలాల యజమానులపై ఉందని కమిషనర్ భావన అన్నారు. సోమవారం పారిశుధ్య నిర్వహణ తనిఖీ లలో భాగంగా కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా 4, 9 సర్కిళ్లలోని ప్రయివేటు ఖాళీ స్థలాలను పరిశీలించారు. యాంటీ లారా యాక్టివి టీస్ చర్యల్లో భాగంగా డ్రోన్స్ స్ప్రే క్లీనింగ్ చేయించే ప్రతిపాదనపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం టిడ్కో గృహాల్లో పారిశుధ్య నిర్వహణ పనులు ఎలా జరుగుతున్నదీ పరిశీలించారు. అలాగే వివేకానంద పార్కు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆమె పరిశీలించారు. తాగునీటి సదుపాయం, భోజనం చేసేందుకు వచ్చేవారికి అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు.

మత్స్యకారులకు ఆర్థిక సాయం పెంపు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మత్స్యకారులతో మాట్లాడుతున్న వర్మ

మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఇస్తున్న రూ.10 వేల సాయాన్ని కూటమి ప్రభుత్వం రూ.20 వేలకు పెంపుదల చేయనుందని మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ తెలిపారు సోమవారం మూలపేట గ్రామంలో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో చేసిన అప్పులకు సంబంధించిన రికార్డులు కూడా కన్పించడం లేదన్నారు కొన్ని రికార్డులను దహనం చేస్తే, మరికొన్ని రికార్డులను కన్పించకుండా దాచేశారని విమర్శించారు. మాజీ సిఎం జగన్ చేసిన అప్పులకే ఏడాదికి రూ.78 వేల కోట్లను చెల్లించాల్సిన దుస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకుందన్నారు. ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని త్వరలోనే వేట నిషేధ సాయాన్ని మత్స్యకారులకు అందిస్తామని చెప్పారు. కొత్తగా ఇళ్ల స్థలాలతోపాటు, గృహ రుణాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. టిడిపి పాలనలో రూ.4.50 కోట్లతో మూలపేటలో నిర్మించిన మల్టీపర్పస్ హాల్‌ను త్వరలోనే ఖాళీ చేయించి అన్ని వర్గాల ప్రజలకు దానిని అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అనిశెట్టి సత్యానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జీవవైవిధ్యం రక్షణతోనే మానవ మనుగడ

ప్రజాశక్తి - కాకినాడ

జీవవైవిధ్య పరిరక్షణతో మానవ మనుగడ సాధ్యమని జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జ్ విసి డాక్టర్ కెవిఎస్‌జె.మురళీకృష్ణ అన్నారు. సోమవారం రాష్ట్ర జీవవైవిధ్య మండలి, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జెఎన్‌టియుకె సెనేట్ హాల్లో 6 నుంచి ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు వక్తృత్వం, డిబేట్, లఘు చిత్రాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ మండలాల నుంచి 208 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవవైవిధ్య పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

విలీన దస్త్రాలు స్వాధీనం చేసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న నేతలు

2017లో కాకినాడ కార్పొరేషన్ నుంచి వెనక్కి తీసుకువెళ్లిన తూరంగి, ఇంద్ర పాలెం, చీడిగ, రమణయ్యపేట, వాకలపూడి, వలసపాకల పంచాయతీ దస్త్రాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని పలు వురు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పౌరులు కలెక్టర్‌కు వినతిపత్రాలను అందిం చారు. గతంలో రాష్ట్ర గవర్నర్ ఆర్డినెన్సు ద్వారా కాకినాడ అర్బన్‌లోని 6 గ్రామాల పంచాయతీ రికార్డులను ప్రభుత్వ గెజిట్ ద్వారా నగర పాలక సంస్థ స్వాధీనం చేసుకుందన్నారు. అయితే అనంతరం జరిగిన పరిణా మాల నేపథ్యంలో పౌర సౌకర్యాల రికార్డు మెయింటినెన్స్ కోసం తిరిగి నాటి కలెక్టర్ వెనక్కు ఇచ్చారని అన్నారు. అనంతరం సాంకేతిక సమస్యలతో 48 డివిజన్లకు పరిమితమై 2022 ఆగస్టులో ఎన్నికలు జరిగాయని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేకాధికారి పాలనలో ఆయా పంచాయతీలు ఉన్నాయని, గత 13 ఏళ్లుగా ఆయా పంచాయతీలకు పాల కవర్గాలు లేకుండా పోయా యని అన్నారు. ఫలితంగా రూ.150 కోట్లను ఆయా పంచాయతీలు కోల్పోయా యని గుర్తు చేశారు. తక్షణమే ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆరు గ్రామాలను నగర పాలక సంస్థలో విలీనం అయ్యే లా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సిహెచ్. అజయ్‌కుమార్, జె.అప్పారావు, పి.రా మకృష్ణ, వి.చంద్రరావు, ఎం.రామ్మో హన్, ఎం.వెంకటరమణ, ఎస్.శ్రీనివా సబాబు, ఎ.రామకృష్ణ, టి.రాజా, నాగేశ్వరావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

ముమ్మరంగా కవాతు సాధన...

స్వాతంత్య్ర దినోత్సవంలో కవాతుకు సాధన చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - యానాం

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాలయోగి క్రీడా ప్రాంగణంలో పోలీసులు కవాతు సాధన ముమ్మరంగా చేస్తున్నారు. ఎస్‌పి రాజశేఖరన్ ఆధ్వర్యంలో యానాం పోలీస్, ఇండియన్ రిజర్వ్ బెటాలియన్, హోంగార్డ్స్, ఎన్‌సిసి క్యాడేట్స్, కళాశాల విద్యార్థులు, వివిధ పాఠశాలల విద్యార్థులు సాధన చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముగం, మురుగనాథం, నూకరాజు, ప్రభాకర్ రావు, విశ్రాంత ఎస్ఐ కోన నరసింహమూర్తి పాల్గొన్నారు.

నేడు 'హర్ ఘర్ కా తిరంగా' ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా స్థానిక పురవీధుల్లో ర్యాలీ చేపట్టనున్నామని పరిపాలనాధికారి మునిస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఆపాదమిత్ర వాలంటీర్లు, స్వయం సహాయక బృందం సభ్యులు, వివిధ ప్రభుత్వ రంగ సిబ్బంది, ఆరోగ్యశాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, డ్వామా అధికారులు, సిబ్బంది పాల్గొనాలని కోరారు.

నరసింహ మూర్తి సేవలు మరువ లేనివి

ప్రజాశక్తి - పెద్దాపురం

విశ్రాంత ఉపాధ్యాయుడు బొగ్గవరపు నరసింహమూర్తి సేవలు మరువలేనివని పలు వురు అన్నారు. సోమవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి.అనంతరావు అధ్యక్షతన నరసింహ మూర్తి వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా సేవలందించడమే కాకుండా పలువురు విద్యార్థు లకు ఫీజులు, పుస్తకాలకు ఆర్థిక సాయాన్ని అందిం చారని అన్నారు.తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దారపురెడ్డి కృష్ణ, చల్లా విశ్వనాథం, డి.సత్యనారాయణ, రాంబాబు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట, బ్రౌన్‌పేట, డో.నెం. 3-3-8రు **చెక్కా శేషారావు** అను నేను సామర్లకోటలో ది.07-08-2024వ తేదీన స్టేషన్ సెంటర్ దగ్గరలో గల జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.**N3183679** పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. సదరు పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరు.

చెక్కా శేషారావు
S/o. చిన్న నాగరాజు, డో.నెం.3-3-8, బ్రౌన్‌పేట, సామర్లకోట - 533 440, కాకినాడ జిల్లా
సెల్: 8639033186

ఆర్డరు 5 రూలు 5 నోటీసు
మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. 275/2023

Between:
రెడ్డి రామారావు -వాది
AND
యు.వి.వి.మంజూష, W/o. భాస్కర్, 33 సంగలు, హౌస్ వైఫ్, ఎన్.ఎస్.పి., ఇన్నీసుపేట, స్ట్రీట్ నెం. 440, డో.నెం. 138, రాజమహేంద్రవరం -ప్రతివాది

పై ప్రతివాదికి ఎన్నిసార్లు నోటీసు పంపించినను Evade చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తరువలు ప్రకారము తెలియజేయునది ఏమనగా, పై దావా ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 13-9-2024వ తేదీకి వాయిదా వేసినారు.** సదరు వాయిదాకు ప్రతివాది స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని సంజాయిషీ తెలియపరచవలెను. లేనిచో పరోక్ష తీర్మానము కాబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(By Order of Court)
S.V.V.S.N.MURTHY
ఆలమూరు Advocate & Notary
ది.12-8-2024 Alamuru, Cell: 9490353522

మహారాజ శ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ముమ్మిడివరం వారి కోర్టులో
O.S. No. 99 / 2023

Between:
Yalla Surya Kumari ....వాది
And
Sanda Sandhya ....ప్రతివాది
To
Sanda Sandhya,
D/o. Bhoomaiah,
H.No. 896, Hari Om Building,
Road No. 1, MIG 2, Phase 2, 2nd Floor,
Kukatpally Housing Board Colony,
Kukatpally, presently residing at Kakinada

ఈపై నెంబర్ దావాను వాది మీ పై ఇంజక్షన్ ఉత్తర్వులు నిమిత్తం పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు సమన్లు నిమిత్తం మరియు మీ హాజరు నిమిత్తం వాయిదా **21-08-2024**వ తేదీ అయి ఉన్నది. కావున మీరు వాయిదా రోజున ఉదయం **10-30** గం.ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెటుపుకోవలెను, అట్లు కాని యెడల మీ పరోక్షమందున తీర్మాణింపబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీ కుచ్చర్లపాటి తాతంరాజు
శ్రీ గుత్తుల శ్రీనివాసరావు
ముమ్మిడివరం. అడ్వకేట్స్, ముమ్మిడివరం
ది.10-08-2024 9440041751, 9440528135

వేలం నోటీసు
మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం. 57/2019
ఒ.ఎస్. నెం. 353/2017

నార్లంక నాగమణి, భర్త: ఈశ్వరరావు, వయస్సు 63 సంగలు, డోర్ నెం. 4-578, ఒమ్మంగి గ్రామం, ప్రత్తిపాడు జె.సి.జె.సి. *-పిటిషనర్/ డి. హెచ్.ఆర్*
మరియు
యాళ్ళ దుర్గా సురేష్, తండ్రి: సత్యనారాయణ, వయస్సు 30 సంగలు, డోర్ నెం. 3-21, కపిలేశ్వరపురం రోడ్, అంగర గ్రామం, ఆలమూరు జె.సి.జె.సి. *-రెస్పాండెంట్/ జె.డి.ఆర్.*

డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పై డిహెచ్‌ఆర్ షెడ్యూలు దాఖలా ఆస్తి వేలం కోరుతూ పై పిటిషన్ దాఖలు చేసినందున పై కోర్టు వారు షెడ్యూలు దాఖలా ఆస్తిని **ది. 13-09-2024 తేదీన వేలం వేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.** పై కోర్టులో వేలం పైన **తెలిపిన తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లు లగాయితు జరుపబడును.** కావున ఆసక్తి గలవారు పై తేదీన కోర్టులో వేలం పాటలో పాల్గొనవచ్చును. ఇతర వివరములకు కోర్టు నజారత్ వారిని గాని, క్రింది అడ్రస్ గలవారిని గాని సంప్రదించవచ్చును.

డి. హెచ్.ఆర్. వాల్యూ: రూ. 50,000/-లు
అమీనా వాల్యూ: రూ. 59,000/-లు
ఎస్.ఆర్.ఓ. వాల్యూ: రూ. 35,400/-లు

SCHEDULE
Dr. B.R.A. Konaseema District (East Godavari), Alamuru S.R.O., Kapileswarapuram Mandal, Angara Village, the site an extent of Sq. 59 yards near the house bearing D.No. 3-21 in R.S. No. 216/1 in the following items.

Item No.1:
EAST: 21.5 feet the 2nd item & the wall of Balusu Bapanna. **SOUTH:** 22 feet the wall of Anagar Nookaraju. **WEST:** 22.3 feet the common lane. **NORTH:** 22 feet the house of Angara Venkanna.
Within the above boundaries Sq. 54 yards site.

Item No.2:
EAST: 11.8 feet the wall of Nekkanti Sitaramayya. **SOUTH:** 4 feet the wall of Balusu Bapanna. **WEST:** 11.8 feet the 1st Item. **NORTH:** 2.6 feet the wal of Angara Venkanna.
Within the above boundaries Sq. 5 yards site.

The two items aggregating Sq. 59 yards and therein the Jdr's undivided half share of Sq. 29 1/2 yards site.

S.V.V.S.N.MURTHY
ఆలమూరు Advocate & Notary
ది.12-8-2024 Alamuru, Cell: 9490353522

IN THE COURT OF THE DISTRICT MUNSIF - PONNERI
I.A. 8 / 2022, I.A. 7 /2022, I.A. 6 / 2022
IN O.S.244 / 2012

Govindaraj & others
... Petitioners / Plaintiffs
Vs.
P.G. Narayanan & others
...Respondents /Defendants
To:-
R-4 Mr. ValluriVeerajaju Chowdri S/o.Valluri Chinna Sathyaraju, Mandapet village & Mandalam EastGodavariDistrict, AndhraPradesh.

NOTICE
Take notice that the above petitioners / plaintiffs filed O.S. 244/ 2012 for Declaration, Mandatory and permanent injunction against you and I.A. 6 / 2022 , I.A. 7 / 2022 and I.A. 8 / 2022 filed for amendment of the plaint in the pending suit, the above application came up for the hearing date 21.08.2024 , You should appear in person or through counsel at 10.30 A.M before the above said court failing which the matter will be decided in your absence.

N.R.GOPAALAN
Advocate for petitioners /plaintiffs

IN THE COURT OF THE VI ADDITIONNAL DISTRICT JUDGE, KAKINADA
Guardian O.P. No. 24 / 2024

Between:
Peta Krishnarjuna Rao, S/o. Nookayya Dasu, aged 45 yrs, Police Constable, D.No. 4-104, Near Little Birds School, Ganganapalli Panchayat, Kakinada Rural Mandal,
(In the matter of minor, (1) **Peta Sai Sanjana**, D/o. Krishnarjuna Rao, aged 11 yrs., Student, D.No.4-104, Near Little Birds School, Ganganapalli Panchayat, Kakinada Rural Mandal, (2) **Peta Roshini**, D/o. D/o. Krishnarjuna Rao, aged 7 yrs., Student, D.No.4-104, Near Little Birds School, Ganganapalli Panchayat, Kakinada Rural Mandal, being minors rep. by father natural guardian Peta Krishnarjuna Rao)
...Petitioners
and
Nil ...Resondent

పై నెంబరు కేసులో షెడ్యూలు దాఖలా ఆస్తిలో మైనర్లకు గల హక్కులతో ఆస్తిని అమ్ముటకు గార్డియన్‌కు పర్మిషన్ యిప్పించమని కోరుచూ గార్డియన్ పిటిషన్ దాఖలు చేసినందున ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో ది.**20-08-2024** తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను.

SCHEDULE: Kakinada District, Kakinada Rural, Kakinada Sub-Registry, Ganganapalli Village and Panchayat, Daba house and site, S.No.124 to an extent of 150 sq.yards, is situated within the following boundaries:
East: 12' Road, **West:** House of Mani Pratap Singh, **North:** 12' Road, **South:** House of Vaddadi Varalakshmi, with all easementary rights etc. **(By order of the Court)**

PILLI SRINIVAS GOUD
A.V.Ch.S.MURTHY
N.SANJEEV KUMAR, Advocates
Elwinpeta, Kakinada, Cell: 9848338335

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE, KAKINADA
Guardian O.P. No. 34 / 2024
(In the matter of custody of the monor and property belong to **Marni Mokshita**, D/o. Marni Veera Venkata Satyanarayana Murthy, aged 6 years., R/o. D.No. 5-120, Main Road, Dosakayalapalli, Korukonda Mandal, East Godavari District)

Between:
Marni Padma Sujatha, W/o. Marni Veera Venkata Satyanarayana Murthy, R/o. D.No. 5-120, Main Road, Dosakayalapalli, Korukonda Mandal, E.G. Dist. ...Petitioner
and
Nil ...Resondent

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ గారి కుమార్తె అయిన **Marni Mokshita** మైనరు అయినందున పిటిషనర్ Marni Padma Sujatha గార్డియన్ అయి ఉండి, సదరు మైనరు యొక్క చదువు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని అమ్ముట కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఈ క్రింది తెల్పిన ఆస్థి విక్రయం గురించి ఎవరికైనా, ఏ విధమైన ఆక్షేపణలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల ది.**20-08-2024** తేదీకి పైన తెల్పిన కోర్టులో ఉ॥ **10.30** ని॥లకు హాజరయి ఆక్షేపణలు తెలియజేయవలెను.

SCHEDULE: Erstwhile East Godavari District, present Kakinada District, Biccavolu Sub-Registry, Pedapudi Mandal, Chinthapalli Gram Panchayat, Chintapalli Village zeroyathi wet land situated in R.S. No.50/1 to an extent of Ac.1.46 ents out of which the western side an extent of Ac.1.20 cents of land bounded by:
East: Land of Medapati Srinu, **West:** Item No.1 in this property to some extent and the land in S.No.47/3 to some extent, **North:** Canal Bund and Road, **South:** Item No.1 to some extent and Item No.4 to some extent.
Within the above boundaries the landed property to an extent of Ac.1.20 cents with all easementary rights, common ways and water sources etc. **(By order of the Court)**

MANDA RAJA EDDY,
T.VENKATA REDDY Advocates
Sri Nilayam, Mandavari Street, Gollalamamidada, Cell: 9441149822

మహారాజ శ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ముమ్మిడివరం వారి కోర్టులో
O.S. No. 138 / 2022

Between:
Gokavarapu Krishna Murthy ....వాది
And
Nadimpalli Lakshmi Devi ....ప్రతివాది
To
Nadimpalli Lakshmi Devi
W/o Nagendra Kumar Raju
C/o Datla Venkata Raju,
Beside Vysya Kalyana Mandapam
Nr.High School, Muramalla village
I.Polavaram Mandal,MMD.Jr.C.J

ఈ పె నైంబర్ దావాను వాది మీ పై మీరు చెల్లించవలసిన ప్రామిసరీ నోటు బాకీ అసలీ పాయిదాలు వసూలు నిమిత్తం పై కోర్టు దాఖలు చేసియున్నారు. దావాతో పాటు **I.A. No 489 / 2022** అను పిటీషన్ ను మీ ఆస్తిని జప్తు చేయించమని మున్నగు పరిహారములు కోరుచూ పై కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు దావా లోను, **I.A. No 489 / 2022** లోను మీకు సమన్లు నిమిత్తం, నోటీసులు నిమిత్తం మరియు మీ హాజరు నిమిత్తం వాయిదా **20-08-2024** వ తేదీ అయి ఉన్నది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 గం.ని.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను, అట్లు కాని యెడల మీ పరోక్షమందున తీర్మాణిం పబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీ కుచ్చర్లపాటి తాతంరాజు
శ్రీ గుత్తుల శ్రీనివాసరావు
ముమ్మిడివరం. అడ్వకేట్స్, ముమ్మిడివరం
ది.10-08-2024 9440041751, 9440528135

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION)
KAKINADA
H.M.O.P. No.516/2022

Between:
Karri Suryavathi ...Petitioner
and
Karri Veerababu ...Respondent
To: Respondent:
Karri Veerababu, S/o. Nookaraju, 40 years, Lorry Driver, 5-118, Tirumali (V), Yeleswaram (M)

పై నెంబరు కేసులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను, తీసుకొనక తప్పించుకు తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తం పై కేసు వాయిదా ది.**21-08-2024** అయి ఉన్నది. అట్లు మీరు హాజరుకానిచో, మీ పరోక్షమున తీర్మానించ బడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
A.V.Ch.S.S.MURTHY,
A.SATYAVATHI,
A.SIDHVI RAMANA KASHYAP
Advocates, D.No.67-3-13A
Kamalveer Backside, 2nd Street,
Ashok Nagar, Kakinada-3
Cell: 9848338335, 7095008682

నోటీసు
మహారాజశ్రీ పిఠాపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. 202/2019

Between
బత్తుల సునీత ...వాది
మరియు
జ్యోతుల సీతారామస్వామి మరియు ఇతరులు ... ప్రతివాదులు
5వ ప్రతివాది
జ్యోతుల వీరనాగ వైష్ణవి, D/o. సీతారామ స్వామి, హిందూ, 21 సంగలు, వాకతిప్ప గ్రామం, యు.కొత్తపల్లి మండలం, కాకినాడ, జిల్లా, పిఠాపురం JCJC Limits

పై నెంబరుగల దావాలో వాది గారికి 1వ ప్రతివాది నుండి రావలసిన బాకీ పరిహారం నిమిత్తం దాఖలు చేసుకున్న దావాలో మీరు 5వ ప్రతివాదిగా ఉన్నారు. ఈ దావాలో శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినప్పటికి మీరు ఉద్దేశ పూర్వకంగా నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల దావా **ది.22-08-2024 తేదీ**న వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజు **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని వకీలు ద్వారాగాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై దావా మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు)
P.V.S.R.మూర్తి, అడ్వకేట్
పిఠాపురం డోర్.నెం. 4-2-133,
ది.8-8-24 స్టేట్ బ్యాంక్ వద్ద, పిఠాపురం -533450
సెల్: 9848006149, 9989797153

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
డోర్ నెం.75-6-38, బివిఆర్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ప్రకాష్‌నగర్, రాజమండ్రి-533103, ఫోన్: 0883-2474781,7625079208.
E-mail: rajahmundry@canfinhomes.com, CIN No.L85110KA1987PLC008699.

అనుబంధం- IV- A - రూల్ 9(1) ప్రకారం

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 9(1) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా **ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)** లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి **భౌతికంగా స్వాధీనత** చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే విక్రయించుటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదికన **శ్రీ వర్ధనపు వెంకటేశ్వర్లు (ఋణగ్రహీత), తండ్రి: వి.వెంకట రత్నం, శ్రీమతి వర్ధనపు సబిత (సహ-ఋణగ్రహీత), భర్త: వి.వెంకటేశ్వర్లు** నుండి రావలసిన **బకాయి మొత్తము ది.12-08-2024 నాటికి రూ.39,73,618/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల డెబ్బైమూడు వేల ఆరు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ మరియు ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు** రాబట్టుకొనేందుకు **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే** ఇ-వేలం" ద్వారా **ది.30-08-2024**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. **తనఖావుంచబడిన ఆస్తుల యొక్క రిజర్వుధర రూ.30,00,000/- (అక్షరాలా ముప్పై లక్షల రూపాయలు మాత్రము)**గా నిర్ణయించబడినది. **జమచేయవలసిన ధరావత్తుసొమ్ము రూ.3,00,000/- (అక్షరాల మూడు లక్షల రూపాయలు మాత్రము).**

స్థిరాస్తి వివరములు :
తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ (మ), కాతేరు గ్రామ పంచాయితీ, కాతేరు గ్రామం, గోశాల దగ్గర, డి.నెం.3-358, ప్లాట్ నెం. 9, ఆర్.ఎస్.నెం. 248/6లో 150 చ॥అ॥ విస్తీర్ణం గల స్థలం మరియు అందులోని ఇల్లు, **దీనికి హద్దులు: తూర్పు:** ఈ ప్లాట్‌లో బి. వరలక్ష్మి ఆస్తి, **దక్షిణం:** ఆర్.ఎస్. నెం. 248/7 లో భూమి, పడమర: ప్లాట్ నెం. 8లో డి.నెం.3-358 గల జి.పేర్రాజునాయుడు ఇల్లు, **ఉత్తరం:** 30 అ॥ వెడల్పు రోడ్డు. **తెలిసిన బకాయిలు:** ఏమిలేవు.
వేలమునకు సంబంధించిన ఇతర నియమ నిబంధనల కొరకు కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి వెబ్‌సైట్ (https://www.canfinhomes.com/searchauction.aspx) సంప్రదించగలరు.
ఇ-వేలం నందు పాల్గొనుటకు : **www.bankeauctionwizard.com** ను సంప్రదించగలరు.
ప్రదేశం : రాజమండ్రి, తేది : 12-08-2024 సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్